అక్రమ నిర్మాణాలపై బల్దియా నజర్

కోల్‌సిటీ, జనవరి 28: స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, నగర పాలక సంస్థ కమిషనర్ (ఎఫ్ఏసీ) జే.అరుణ శ్రీ నగరంలోని వివిధ డివిజన్‌లలో మంగళవారం పర్యటించారు. ఉపరితల మురుగు నీటి కాలువలను శుభ్రం చేయడానికి వాహనాలు వెళ్లడానికి ఆటంకంగా ఉన్న ప్రాంతాలను గుర్తించారు. అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించాలని ఆదేశించారు. 32వ డివిజన్ ఎల్‌బీ నగర్‌లో ఇండ్ల మధ్య ఉన్న పెద్ద కాలువలో పూడిక తొలగించడానికి వాహనం వెళ్లడానికి ఇబ్బంది అవుతున్న దృష్టా అడ్డుగా ఉన్న గోడలను తొలగించాలని పట్టణ ప్రణాళిక విభాగం అధికారులను ఆదేశించారు. పెద్ద పెద్ద కాలువల్లో యంత్రాలతోనే శుభ్రం చేయించాలని సూచించారు. 23వ డివిజన్‌లోని అంబేద్కర్ కాలనీలో గుంతలోని మురుగు నీటిని సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ వాహనం సాయంతో తొలగించాలని ఆదేశించారు. ఈ సమస్యల శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. 22వ డివిజన్‌లో నల్లా పైపులలో ఏర్పడిన లీకేజీని పరిశీలించి మరమ్మతు చేయాలి ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. నగర పాలక పరిధిలో పారిశుధ్య పనులు పటిష్టంగా చేపట్టాలని ఆదేశించారు. నగర పాలక సంస్థ అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ రాయలింగు, ఈఈ రామన్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ కుమారస్వామి, పారిశుధ్య పర్యవేక్షకులు యూసుఫ్, రాజబాబు, సంపత్, సోమేశ్ తదితరులు ఉన్నారు.

కన్నాలలో వైద్యశిబిరం

పాలకుర్తి,జనవరి28: పాలకుర్తి మండలం కన్నాల గ్రామంలోలయన్స్‌క్లబ్ విజన్ కేర్, ఫార్చూన్ మెడ్‌కేర్, శరత్‌మ్యాక్సీవిజన్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. నేత్రవైద్యనిపుణుడు పూదరి దత్తాగౌడ్ కంటివైద్యపరీక్షలతోపాటు, 253 మందికి టూ డీ ఇకో టెస్టు నిర్వహించారు. ఆరోగ్యసలహాలు సూచనలు చేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకుడు తొగరి తిరుపతి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, గజవెల్లి గణేష్, ఫణీంద్ర, అరకాల సతీష్, మడకతిరుపతి తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలివేత

పెద్దపల్లి, జనవరి28: విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్న పెద్దపల్లి ఏడీఈ డీ రాజ్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఉదయం 9. 30 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు జెండా రస్తా ఏరియా, పోలీస్ స్టేషన్, మార్కెట్ ఏరియాలో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★Guggilla Kishor (old Name) S/o. Guggilla Kistaiah H.No. 13-102, Dharmapuri Town & Mandal, Jagtial Dist. T.G. My Name was change to Guggilla Kishore (New Name) S/o.Guggilla Kistaiah.
NTK-0000

వాస్తు చూడబడును

★వాస్తు చూడటం, ఇంటి మోడల్ ప్లానులు తీయడం, భూమి కొలతలు తీయడం,ఆటోక్యాడ్‌లో డ్రాయింగ్ చేయడం నేర్పబడును, వాస్తు చూడబడును. సంప్ర॥ M. రాజేష్, సెల్ : 9502438614
NTK-00000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

భూ నిర్వాసితులకు అండగా పోరాటం

ఎన్టీపీసీ విద్యుత్ ప్లాంటు కోసం భూములను త్యాగం చేసిన భూ నిర్వాసితులకు అండగా న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పార్టీ పోరాడుతుంది. భూ నిర్వాసితుల పక్షాన ఎన్టీపీసీ పట్టణ బంద్‌కు పిలుపునిచ్చాం. ప్రజాభిప్రాయ సేకరణలో నిర్వాసితుల గొంతుగా తన అభిప్రాయం వ్యక్తం చేయుటకు సభ స్థలానికి వెళ్తున్న క్రమంలో తనను అక్రంగా పోలీసులు అడ్డుకొని పోలీస్టేషన్‌లో నిర్బంధించారు. ప్రజాపాలనంటూ ప్రజల గొంతును నొక్కుతున్న పాలకుల విధానం సరైందికాదు.. భూ నిర్వాసితుల కుటుంబాల జీవితాలను చీకటి మయం చేసిన ఎన్టీపీసీ యాజమాన్యం ప్రభావిత ప్రాంతాల అభివృద్ధికి నిధులు కేటాయించాలి. కాంట్రాక్ట్ కార్మికుల పిల్లలకు కార్పొరేట్ స్థాయిలో కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య అందించాలి. సూపర్ స్పెషాలిటీ దవాఖానను ఏర్పాటు చేయాలి, ప్రభావిత గ్రామాలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. నిర్వాసితుల డిమాండ్లను పూర్తిస్థాయిలో అమలు పరుచే వరకు బీఆర్ఎస్ పార్టీ నిర్వాసితుల పక్షాన పోరాడుతునే ఉంటుంది.

మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

ప్రజాభిప్రాయసేకరణ సభలో ఖాళీగా ఉన్న కుర్చీలు

ప్రజాభిప్రాయసేకరణ సభ ప్రాంగణం వద్ద పోలీసుల తనిఖీలు

ప్రతిపక్షం లేకుండానే ప్రజాభిప్రాయసేకరణ!

- భారీ బందోబస్తు మధ్యన సమావేశం
- కోరుకంటి చందర్‌తో పాటు బీఆర్ఎస్ నాయకుల అరెస్ట్
- సమావేశంలో ఖాళీ కుర్చీల దర్శనం

జ్యోతినగర్, జనవరి 28: రామగుండం ఎన్టీపీసీలో ఫేస్-2 కింద 2400 మెగావాట్ల సామర్థ్యం కలిగిన తెలంగాణ సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్టు స్థాపన కోసం మంగళవారం ఎన్టీపీసీలో చేపట్టిన ప్రజాభిప్రాయ సేకరణ భారీ బందోబస్తు మధ్యన సాగింది. ప్రశ్నించేందుకు ప్రతిపక్షం లేకపోగా.. 17 ప్రభావిత గ్రామాల నుంచి ప్రజలు రావాల్సి ఉన్నా.. జనం నుంచి కూడా స్పందన కరువైంది. సమావేశం ప్రారంభానికి ముందు నుంచే పోలీసులు నిర్బంధం కొనసాగించారు. ఎన్టీపీసీ భూ నిర్వాసితుల పక్షాన న్యాయం కోసం పోరాడుతామని, నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చిన తర్వాతనే ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ మంగళవారం ఎన్టీపీసీ పట్టణ బంద్‌కు పిలుపునివ్వడంతో పోలీసులు ముందస్తుగా అరెస్టులు చేశారు. ప్రభావిత గ్రామాల్లోని బీఆర్ఎస్ నాయకులను హౌస్ అరెస్ట్ చేశారు. ఇటు ప్రజాభిప్రాయ సేకరణ ప్రాంగణం గేట్ వద్ద పోలీ సులు తనిఖీలు చేశారు. ప్రజాభిప్రాయ సేకరణకు వచ్చిన కోరుకంటి చందర్, నాయకులను గేట్ వద్దే అరెస్ట్ చేసి, వీరందరిని జైపూర్ పోలీస్టేషన్‌కు తరలించి నిర్బంధించారు. అరెస్ట్ అయిన వారిలో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌తో పాటు మాజీ కార్పొరేటర్లు కన్నూరి సతీశ్ కుమార్, ముదాం శ్రీనివాస్, కుమ్మరి శ్రీనివాస్, పెంట రాజేశ్, నాయకులు వెంకటరమణరెడ్డి, బొడ్డుపల్లి శ్రీనివాస్, బొడ్డు రవీందర్, అచ్చెవేణు, మెరుగు పోచం, బండారి ప్రవీణ్, కొల్లూరి సతీశ్, సందెల మల్లయ్య, కొల్లూరి సతీశ్, కొల్లూరి శరణ్య మధుకర్‌రెడ్డి, పల్లె శ్రీనివాస్, బండారి శ్రీవాణి, కిరణ్, రాణాపూర్ శ్రీనివాస్, నిజామొద్దీన్‌తో పాటు ఎన్టీపీసీ కార్మిక సంఘాల నాయకులు గీట్ల లక్ష్మారెడ్డి, చిలుక ప్రసాద్, నాంసాని శంకర్, తదితరులు ఉన్నారు. అయితే ప్రతిపక్ష బీఆర్ఎస్ నాయకులను అరెస్ట్ చేయడంతో ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజల తరపున మాట్లాడేవారు లేకుండా పోయారు. ప్రజాభిప్రాయ సేకరణ అంటే ప్రజలతోపాటు ప్రతిపక్ష నాయకులు ఉండాలనే, అప్పుడే అభ్యంతరాలు వ్యక్తమై న్యాయం జరుగుతుందని ప్రజలు చెప్పారు. కానీ, అరెస్ట్‌లు చేసి బంధించడం ఏంటని ప్రశ్నించారు.

సీఎస్ఆర్ పనితీరు, కాలుష్యంపై అభ్యంతరాలు

ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమానికి కలెక్టర్ కోయ శ్రీహర్ష అధ్యక్షత వహించారు. 17 ఎన్టీపీసీ ప్రభావిత గ్రామాల నుంచి సుమారు 500 మంది రావాల్సి ఉండగా, సగం మందే హాజరయ్యారు. భూ నిర్వాసితులు, స్థానిక మాజీ కార్పొరేటర్లు, పర్యావరణ కార్యకర్తలు తరలి వచ్చారు. పర్యావరణానికి సబంధించిన అభ్యంతరాలు, సామాజిక ఆర్థిక సమస్యలను లేవనెత్తారు. ప్రధానంగా ఎన్టీపీసీలో భూములు కోల్పోయిన నిర్వాసితులు ఉపాధి అవకాశాల అభ్యంతరాలు వెల్లడించారు. ఉద్యోగ నియామకాలు చేపట్టాలని, పర్యావరణ పరిరక్షణ అమలు, ప్రభావిత గ్రామాల అభివృద్ధిని విస్మరించిందని దయ్యబట్టారు. ఈ కొత్త ప్రాజెక్టు నిర్మాణంను పలువురు స్వాగతించారు. ఇప్పడున్న ప్రాజెక్టులో ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. పర్యావరణ పరిరక్షణ చర్యలతో పాటు సీఎస్ఆర్ సేవలను మరింత మెరుగు పరుచాలన్నారు. దాదాపు నాలుగు గంటల పాటు జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో దాదాపు 300మందికి పైగా పాల్గొనగా 48మంది వరకు అభిప్రాయాలను వెల్లడించారు. పెద్దపల్లి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణశ్రీ, కాలుష్య నియంత్రణ మండలి రీజినల్ అధికారి బిక్షపతి, పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య, రామగుండం తహసీల్దార్ కుమారస్వామి, ఎన్టీపీసీ సీజీఎం చందన్‌కుమార్, ఎన్టీపీసీ ఎన్‌బీసీ మెంబర్ సలీంపాషా, అధికారులు ఉన్నారు.

ప్రతీ ఒక్కరి అభిప్రాయాలు నమోదు చేసుకున్నాం : కలెక్టర్

ఎన్టీపీసీ విద్యుత్ ప్లాం టు నిర్మాణంపై ప్రజలు అందించిన అభిప్రాయాల్లో సందేహాలు, సూచనలను అన్ని పరిగణంలోకి తీసుకుంటున్నామని కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. ప్రజాభిప్రాయ సేకరణను మొత్తం వీడియో రికార్డింగ్ చేశామని, మొత్తం 50 మంది వరకు ప్రజలు తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. లేఖ రూపంలో కూడా వచ్చిన అభిప్రాయాలను స్వీకరించాం. ప్రజలు అందించిన అభిప్రాయల మేరకు విద్యుత్ ప్లాంటు ఏర్పాటు ఉంటుంది. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విద్యాసంస్థల ప్రతినిధులు, పర్యావరణ వేత్తలు, సామాజిక వర్కర్లు, స్థానిక ప్రజలు హజరై సానుకూలంగా, వ్యతిరేకంగా ఇచ్చిన అభిప్రాయలను స్వీకరణతో మినీస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్‌మెంట్ అండ్ ఫారెస్ట్‌కు సమర్పించనున్నట్లు తెలిపారు. ఇందులో ఎన్టీపీసీ సీఎస్ఆర్ ఆధ్వర్యంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల సూచనలను కూడ పరిగణంలోకి తీసుకుంటాం.

మాట్లాడుతున్న కలెక్టర్ కోయ శ్రీహర్ష

అభివృద్ధిని విస్మరిస్తున ఎన్టీపీపీ: ఎమ్మెల్యే

దేశానికి వెలుగులను అందించేందుకు భూములను త్యాగం చేసిన నిర్వాసిత ప్రాంతాల అభివృద్ధిని ఎన్టీపీసీ విస్మరించిందని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆరోపించారు. జిల్లాలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు రబ్బర్ స్టాంప్‌గా వ్యవహరించడంతో ప్రభావిత గ్రామాలు కాలుష్యం కోరల్లో కొట్టుమిట్టాడుతున్నాయని పేర్కొన్నారు. సీఎస్ఆర్ నిధులను స్థానికంగా ఖర్చు చేయాలన్నారు. ఈ కొత్త ప్లాంటులో స్కిల్డ్ నుంచి హైస్కిల్డ్ కేటగిరీగా స్థానిక యువతకు ఉపాధి కల్పించాలి.

పోలీసుల నుంచి తప్పించుకోని వచ్చా

ప్రజాభిప్రాయ సేకరణ కు రాకుండా ఎక్క డిక్కడ పోలీసులు నిర్బం దించడం ఏమిటి సార్.. నేను పోలీసు జీపు ను చూసి తప్పించుకొని నా ఆవేదన చెప్పడానికి వచ్చిన. నాలాంటి యువత ఇక్కడికి రాకుండా పోలీసులు నిర్బందించారు. నేను పీజీ విద్యార్థిని. ఉపాధి లేక గీత కార్మికుడిగా కొనసాగుతున్న. మా ఈత వనాన్ని ఎన్టీపీసీ ధ్వంసం చేసిందని ఈ మీటింగ్‌లో చెప్పాడానికి వచ్చా. నాబాధను విన్నండని ఆలోచన, ఆవేధనతో మాట్లాడిన తీరు అక్కడివారిని అలోచింప చేసింది. ఇక్కడ కుర్చీలు ఖాళీగా ఉన్నాయి. మా అభిప్రాయాలను చెప్పడానికి ఈ మీటింగ్‌కు రాకుండా పోలీసులు అడ్డుకోవడం రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాయడమే. ఎన్టీపీసీ చేసిన తప్పుతో నాలాంటి సామాన్యులు ఈతచెట్లను నమ్ముకున్న వారికి ఉపాధి లేకుండా పోయింది. మాకు చేతిలో పని, కంటినిండా నిద్ర తప్ప ఏమి అవసరం లేదు. అధికారులు మాకు న్యాయం చేయాలి.

వండ్లకొండ రవీందర్‌గౌడ్,గీత కార్మికుడు , ఎల్కలపల్లి

నియమాలను తుంగలో తొక్కేశారు

ప్రభుత్వ అటవీ పర్యావరణ, ఇంధన మంత్రిత్వశాఖ, ఎన్టీపీసీ, సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారు పర్యావరణ నియమాలను తుంగలో తొక్కేశారు. 15కిలో మీటర్ల పరిధిలో పర్యావరణ కాలుష్య మోతాదు తీవ్రతలను పరిగణనలోకి తీసుకున్న తర్వాత అప్రైసల్ కమిటీ, ఎంవోఎఫ్ఈసీసీ కొత్త పరిశ్రమలకు, పాత విద్యుత్ ప్లాంట్ల విస్తరణకు అనుమతులివ్వాలని సుప్రీంకోర్టు సూచించిన విషయాన్ని విస్మరించారు. రాజ్యాంగబద్ధంగా జీవన హక్కులు, పర్యావరణ నియమాలను ఉల్లంఘించి ఎన్టీపీసీ యాజమాన్యం ఈ 2400మెగావాట్ల విద్యుత్ ప్లాంటు ఏర్పాటుకు పేర్కొన్న నివేదిక తప్పు. ఈ ప్రజాభిప్రాయ సేకరణ జీవించే హక్కుకే వ్యతిరేకం. దీనిని నేను వ్యతిరేకిస్తున్న.

ఉమామహేశ్వర్, పర్యావరణ కార్యకర్త

సకలమ్మ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న బీఆర్ఎస్ నేతలు

సకలమ్మకు నివాళి

పెద్దపల్లి, జనవరి28: తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ సోదరి చీటి సకలమ్మ ఇటీ వల మరణించారు. మంగళవారం హైదరాబాద్‌లోని వారి నివాసంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్ సింగ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. సకలమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇక్కడ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ఓరుగంటి రమణారావు ఉన్నారు.

మక్క చేను ధ్వంసం

ఓదెల, జనవరి 28: కొలనూర్‌లోని గుట్టల ప్రాంతంలో ఉండే మక్కజొన్న చేన్లను సోమవారం రాత్రి అడవి పందులు ధ్వంసం చేసినట్లు రైతులు తెలిపారు. ఇప్పుడిప్పుడే మక్క చేను జల్లులు వేస్తుండగా అడవి పందుల గుంపు గుట్టల ప్రాంతాల్లో చేనులలో చేరి నాశనం చేసినట్లు పేర్కొన్నారు. కొల్లూరి మధునయ్య రైతు చేనులో మక్క కర్రలను పూర్తిగా నేలమట్టం చేశాయి. దీంతో పలువురు రైతులు అడవి పందుల నుంచి పంటలను కాపాడాలని కోరుతున్నారు.

నిమ్మనపల్లిలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే

పెద్దపల్లి రూరల్, జనవరి 28: మండలంలోని నిమ్మనపల్లి గ్రామాన్ని ప్రభుత్వం పైలెట్ గ్రామంగా ఎంపిక చేసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ రాజేశ్ సంబంధిత అధికారులు, సిబ్బందితో కలిసి గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ మంజూరైన జాబితాలో ఉన్న లబ్ధిరుల ఇండ్లను పరిశీలించారు. వారి వివరాలు అడిగి తెలుసుకుని నమోదు చేసుకున్నారు. సర్వే సందర్భంగా కొందరిని గతంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరైంది కదా అని తెలుసుకుంటూ వివరాలు నమోదు చేసుకున్నారు. అధికారుల సర్వే చేసి వెళ్లిన అనంతరం అయ్యో వీళ్లు ఇందిరమ్మ ఇల్లు ఇంతకు ముందు వచ్చిందని అడిగారు మాకు ఇల్లు వస్తదో రాదో అనే ఆందోళనలో పడినట్లు కనిపించింది. ఈ పంచాయతీ కార్యదర్శి అట్ల రాజ్‌కుమార్ యాదవ్, సిబ్బంది పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి సుందరం ఫౌండేషన్ చేయూత

కమాన్‌పూర్, జనవరి 28 : మండల కేంద్రంలోని ఓల్డ్ అంబేద్కర్‌నగర్‌కు చెందిన చిప్పకుర్తి శ్యామల-రాజ్‌కుమార్ దంపతుల కూతురు సరయూ (సిరి) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, బాధిత కుటుంబానికి సుందరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేయూతనిచ్చారు. ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బోనాల వెంకటస్వామి బాధిత కుటుంబాన్ని మంగళవారం పరామర్శించారు. 50 కిలోల బియ్యం, నెలకు సరిపడా నిత్యావసర సరుకులు అందజేశారు. ఫౌండేషన్ సభ్యుడు చిప్పకుర్తి అరవింద్, జంగపల్లి లక్ష్మణ్, చెన్నోజు చంద్రశేఖర్, దేవునూరి చంద్రమౌళి, చిప్పకుర్తి అరుణ్‌కుమార్, కుక్క ప్రసాద్, కన్నూరి నగేశ్, మంథని మహేశ్ తదితరులన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

ధర్మారం జనవరి 28: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ దయా అరుణ అన్నారు. ఈ మేరకు మంగళవారం మండలంలోని నాయకంపల్లి లో మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అరుణ మాట్లాడుతూ ఆడపిల్లల సంరక్షణ, మహిళల హక్కులు, అలాగే భేటి బచావో భేటి పడావో కార్యక్రమం ఉద్దేశ్యాన్ని వివరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ బ్లాండిన, టీచర్లు పద్మ, వరలక్ష్మి , ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు సుమలత, శ్రీధర్, మహిళలు పాల్గొన్నారు.

వినతి పత్రం ఇస్తున్న నాయకులు

ఏవోకు వినతి

ముత్తారం, జనవరి 28: మండలంలో ఫెర్టిలైజర్స్, ఫెస్టిసైడ్స్ షాపుల యజమానులు రైతులు కొనుగోలు చేసే ప్రతి ఖరీదు పై రశీదు ఇవ్వడంలో నిర్లక్ష్యం చూపుతున్నారని రైతు సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొగిలి కిరణ్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు చిగురు విద్యాసాగర్ రావు మండల వ్యవసాయ అధికారి అనూషకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. షాపులో ధరల పట్టికలు, స్టాక్ వివరాలు తెలిపే బోర్డులు పెట్టడం లేదన్నారు. రైతులకు ఇచ్చే రసాయనిక ఎరువులు ఎప్పుడు, ఏ విధంగా వాడాలో తెలియజేయకుండానే విక్రయిస్తున్నారని వివరించారు. కొన్ని షాపుల్లో కాలం చెల్లిన మందులు కూడా అమ్ముతున్నారని ఆరోపించారు. ఆయా షాపుల్లో నిబంధనలు పాటించేలా, లైసెన్స్ లేని షాపులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

అర్హులందరికీ పథకాలు అందించాలి

కాల్వశ్రీరాంపూర్, జనవరి28: అర్హులందరికీ పూర్తి స్థాయిలో సంక్షేమ పథకాలు అందించాలని కోరుతూ మాజీ ఎంపీపీ నూనేటి సంపత్ ఆధ్వర్యంలో బీఆర్ఆర్ నాయకులు మంగళవారం ఎంపీడీవో, తహసీల్దార్‌లకు వినతిపత్రాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో అమలు చేయకుండా పూటకో మాటతో పబ్బం గడుపుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాలు అనర్హులకు ఇస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన 420 హామీలలో ఏ ఒక్క పథకాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు.రైతుభరోసా డబ్బులు రాలేదని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బీఆర్ఎస్ ధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. బీఆర్ఎస్ నాయకులు పుప్పాల నాగార్జున రావు, జెట్టి దేవేందర్, కొల్లూరి రాయమల్లు, బండ రవీందర్‌రెడ్డి, నిదానపురం దేవయ్య, కర్ణాకర్‌రావు, మాదాసి రాంచంద్రం, గోనే శ్యాం, శంకర్, ఇబ్రహీం, వెంకట్‌రెడ్డి, సారంగపాణి, నాగరాజు, మొగిళి తిరుపతి తదతరులు ఉన్నారు.

ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పేద మహిళలతో కొత్త స్వశక్తి సంఘాలు

కోల్‌సిటీ, జనవరి 28: ఇప్పటివరకు స్వశక్తి సంఘాలలో లేని పేద మహిళలను గుర్తించి వారితో కొత్త సంఘాలను ఏర్పాటు చేయించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ (ఎఫ్ఏసీ) జే.అరుణ శ్రీ మెప్మా సిబ్బందిని ఆదేశించారు. రామగుండం కార్పొరేషన్ కార్యాలయంలో మంగళవారం ధనశ్రీ పట్టణ సమాఖ్య ప్రతినిధులు, ఆర్పీలతో సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొత్త సంఘాల ఏర్పాటుకు ప్రాధాన్యమివ్వాలని సీఎం ఆదేశాలు జారీ చేశారన్నారు. అలాగే అర్హత లేని సభ్యులను, పని చేయని సంఘాలను గుర్తించి తొలగించాలని సూచించారు. స్వశక్తి సంఘాలకు బ్యాంక్ లింకేజీ ఇప్పించాలని అన్నారు. స్త్రీ నిధి ద్వారా బీమా సౌకర్యంతో పాటు విస్తృత ప్రయోజనాలు ఉన్నందున అమలు చేయడానికి ధన శ్రీ పట్టణ సమాఖ్య సహకారం అందించాలని తెలిపారు. పీఎం స్వనిధిలో భాగంగా మరికొంత మంది వీధి వ్యాపారులకు ప్రయోజనం కలగడానికి చర్యలు తీసుకోవాలన్నారు. స్వశక్తి సంఘాల, వీధి వ్యాపారులు ఎస్‌పీఏ జాబితాపై దృష్టి సారించి రుణ బకాయిలు వసూళ్లయ్యేందుకు సహకరించాలన్నారు. సమావేశంలో మెప్మా కో-ఆర్డినేటర్ సతీశ్‌బాబు, స్త్రీ నిధి సంస్థ రీజినల్ మేనేజర్ దుర్గా ప్రసాద్, టౌన్ మిషన్ కో-ఆర్డినేటర్ మౌనిక, సీఓలు ఊర్మిళ, శ్వేత, శమంత, ప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ అప్పగించిన మాజీ కార్పొరేటర్

రామగుండం నగర పాలక సంస్థ 20వ డివిజన్ మాజీ కార్పొరేటర్ కన్నూరి సతీశ్ కుమార్ తన సెల్‌ఫోన్‌ను ప్రభుత్వానికి అప్పగించారు. ఈమేరకు నగర పాలక సంస్థ కార్యాలయం లో అసిస్టెంట్ కమిషనర్ రాజలింగంకు సెల్‌ఫోన్ తిరిగిచ్చేశారు. కాగా, రామగుండం నగర పాలక సంస్థకు గతంలో జరిగిన ఎన్నికల అనంతరం నూతన పాలక వర్గంకు ప్రభుత్వం నుంచి 50 మంది కార్పొరే టర్లు, ఐదుగురు కో-ఆప్షన్ సభ్యులకు మొబైల్ ఫోన్లను అందజేసిన విషయం తెలిసిందే. ఈనెల 26వ తేదీతో పాలక వర్గం పదవీ కాలం ముగిసిన నేపథ్యంలో సతీశ్ కుమార్ ఆ సెల్‌ఫోన్‌ను తిరిగి అందజేశారు. తన పదవీ కాలంలో సహకరించిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. మిగతా కార్పొరేటర్లు సైతం తమకు కేటాయించిన సెల్‌ఫోన్లు తిరిగి అప్పగిస్తారా..? లేదా అన్నది వేచి చూడాలి.

సౌర విద్యుత్ యూనిట్ ఏర్పాటుకు స్థల పరిశీలన

స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

మంథని రూరల్, జనవరి28: మహిళా సంఘాల ద్వారా సౌర విద్యుత్ యూనిట్ల ఏర్పాటుకు అనువైన స్థలాలను పరిశీలించినట్లు డీఆర్డీవో ఎం కాళిందిని తెలిపారు. మండలంలోని ఎక్లాస్‌పూర్, సిరిపురం, గుంజపడుగు గ్రామాల్లో సౌర విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు అనువైన ప్రభుత్వ స్థలాలను మంగళవాం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ప్రధాన మంత్రి కిసాన్ ఉర్జా సురక్ష ఏవం ఉత్తన్ మహాభియాన్ స్కీమ్‌లో మహిళల ఆర్థిక స్థితి పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్ట్ కింద ప్రతి జిల్లాకు 2 మెగావాట్ల సోలార్ ప్లాంట్లను మహిళా సంఘాల ద్వారా డీఆర్‌డీఏ, టీజీరెడ్-కో టీజీ ట్రాన్స్కో భాగస్వామ్యంతో ఏర్పాటు చేయనుందని వివరించారు. అందులో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంథని మండలంలోని ఎక్లాస్‌పూర్, సిరిపురం, గుంజపడుగు గ్రామాలలో ప్రభుత్వ భూములు పరిశీలించామని ఆమె పేర్కొన్నారు. ఆమె వెంట వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

కేసీఆర్‌తో రఘువీర్ సింగ్

కేసీఆర్‌ను కలిసిన రఘువీర్‌సింగ్

జూలపల్లి, జనవరి 28 : తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్ మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఎర్రబెల్లి వ్యవసాయ క్షేత్రంలో కేసీఆర్‌కు పుష్పగుచ్ఛం అందజేశారు. భవిష్యత్‌లో బీఆర్ఎస్‌కు మంచి రోజులు ఉంటాయని, పార్టీ అభ